# రెప్పలేని లోకం

## కవిత్వం




డాక్టర్ బండి సత్యనారాయణ

# రెప్పలేని లోకం

కవిత్వం



డాక్టర్ బండి సత్యనారాయణ

గౌతమ్ ప్రచురణలు
విశాఖపట్నం
2011

# Reppaleni Lokam

POETRY

by

***Dr. Bandi Satyanarayana***

Published in 2011

Copies : 500

© Poet

Coverpage Art Design

**AKBAR**

Price

**Rs. 50/-**

For Copies

**Visalandra Book House**
All Branches in A.P.

&

**Dr. Bandi Satyanarayana**
All India Radio
Visakhapatnam-530 003
Mobile No. 8985651731

Designing & Printed at

**Vizag Graphics**
Near Ramatalkies
Srinagar, VSP-16

## ప్రత్యేక కృతజ్ఞతలు

**పద్మశ్రీ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గారు**

**పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు గారు**

**శ్రీ సిహెచ్.ఎమ్.వి. శేఖర్ (కాకినాడ) గారు**

# తొలిపొద్దు పాడినపాట

పక్క మీద నుంచి
చీకటిపిట్ట ఎగిరిపోయింది
వేకువ గూట్లో
వెలుతురు పిట్ట కన్ను తెరిచింది

జగతి రంగస్థలం
తెరను తొలగించుకుని
వెలుతురు జలపాతమయింది

చీకటి సముద్రంలో పుట్టిన
తెల్ల కలువలా
వెలుతురు వికసిస్తుంది
చీకటి నల్లత్రాచు విడిచిన కుబుసంలా
వెలుతురు తళతళా మెరుస్తుంది
మువ్వల చేతికర్ర సాయంతో నడిచే
అంధునికి అకస్మాత్తుగా చూపొచ్చినట్టు
మహాకాంతి కన్నుల్ని
పరవశింపచేస్తుంది

రాత్రి అన్నం లేక
అలసిపోయి నిద్రించిన
పేద బిడ్డల ఆకలినాదంలా
పక్షుల కిలకిలలు

వినువీధిలో ఎగరేసిన
అరుణ పతాకంలా
లేత సూరీడు

ఆశలు చిగురించి
ఆనందం అంకురించే స్పర్శవేది కదా
ఈ ఉదయ రాగాలాపన

నిరాశ నీడల్ని తుడిచేసి
కొత్త ఊహల్ని ఉసిగొల్పె ఈ ఉదయగీతం
జీవనతీరంలో
ప్రతి రోజూ ఓ రంగుల కెరటం

ఇంత మహాకాంతి
కాస్త కరుణించి
అనాదిగా
అనాథగా
చీకటి గుహలో కుమిలిపోతున్న
నా గుండెగూట్లో కూడా
సిరిదీపం వెలిగిస్తే ఎంత బాగుణ్ణు!

'ఆంధ్రప్రదేశ్', సెప్టెంబర్ 2007.

# ఏదోటి చెయ్యాలి

ఏదోటి చెయ్యాలి
తల్లడిల్లుతున్న ఈ పసిపూలను
కనీసం ప్రేమగ అరచేతిలోకి తీసుకోవాలి

రెక్కలు విరిచి
అక్షరాలకి అతికించిన
ఈ సీతాకోకచిలకల్ని తీసికెళ్లి
పచ్చని మైదానంలో అలంకరించి వస్తాను

కాళ్లు విరిచి
గోడకుర్చీ వేయించిన
ఈ బులిబులి కుందేళ్లను ఎత్తుకెళ్లి
వెన్నెల వాకిట్లో
దాగుడుమూతలాట నేర్పుతాను

ముక్కుపచ్చలారని మొగ్గలకి
ఇనపరెక్కలు తొడిగి
కొరడాతో స్వారీ చేయిస్తున్న రాక్షసుల్ని
పాడుబావిలోకి విసిరేసి వస్తాను

ఏదోటి చెయ్యాలి
తల్లడిల్లుతున్న ఈ పసిపూలని
కనీసం ప్రేమగ అరచేతిలోకి తీసుకోవాలి.

ఆదివారం ఆంధ్రజ్యోతి, 11-10-2007.

# ఇలా అనుకుంటాను

మట్టిని మహా ప్రేమగ పిసికి
ఎండ వెలుగు నుంచి
కొంచెం బలాన్ని చేకూర్చి
మబ్బులతో మాట్లాడి
చేరడు ఆకాశ గంగనూ తెచ్చి
తల్లి కడుపులో బిడ్డను మోసినట్టు
బంగారు చెలకను కడుపులో పెట్టుకుని
రెండుమూడు నెలలు తర్వాత
రైతు వరి కంకుల్ని కళ్ళారా చూసినట్టు
నా కలలు పండించుకునే
ప్రక్రియ ఏదైనా వుందా?

కాస్త రెండు పూటలూ అన్నం తిని
వెన్నెల వేళ
నీలి ఆకాశం కింద
నులక మంచం వేసుకుని
ప్రశాంతంగా నిద్రపోయిన కలను
సాకారం చేసుకోవాలి

ఎండ నుంచీ
వాన నుంచీ
కాపాడటానికి

నా నెత్తిమీద విరిసిన
ఇంద్రధనుస్సు కలను
కనులారా చూడాలి

ముట్టుకుంటే మాసిపోయె
దేవతా వస్త్రంతో
బంగారు పల్లకి మీద ఊరేగిన కలను
అనుభవించి తీరాలి

ఒడుపుగ వలేసి
మహాసముద్రంలోంచి
నాలుగు చేపల్ని
అన్నం గిన్నెలోకి వొంపుకున్నట్టు
ఈ కలల్ని సాకారం చేసుకోవడానికి
ఓ పనిముట్టు వుంటే బాగుణ్ణు.

ఆదివారం ఆంధ్రభూమి, 25-11-2007.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Reppaleni+Lokam**

* * *